# నా డైరీలో ఒక పేజీ

(నా డైరీలో ఒక పేజీ శీర్షికకు పాఠకులు కేవలంకార్డు మీదే రాసి పంపాలి. -సం॥)

• "1984"లో మా ఊరిలో హైస్కూల్ ప్రారంభం. ముందుగా అనుకున్నది జిల్లా పరిషత్‌చైర్మన్ గారిచే ప్రారంభం చేయించాలని, సమయానికి ఆయనరాక స్థానిక శాసనసభ్యునిచే రిబ్బన్ కట్ చేయించారు. వెంటనే చైర్మన్ రావటంతో రెండవసారి అదే రిబ్బన్‌ను అతికించి కట్ చేయించారు. రెండుసార్లు రిబ్బన్ కట్ చేయటంవల్ల ఊరివారంతా హైస్కూల్‌కు మహర్దశ పట్టుకున్నదని అనందించారు. వారి ఆశలకుతగినట్లే ఈ సంవత్సరం పదోతరగతి 10% పాసై చరిత్ర సృష్టించారు.

-టి.వి. కృష్ణారెడ్డి
ఊబలంక

• అది ఖమ్మంలో పేరుపొందిన చర్చి సెంటర్. అక్కడి యువకులు రౌడీమూకలు అని మావూరి వారంతా అడిపోసుకుంటారు. మా పట్టణ అమ్మాయిలకు కోపంఎక్కువ.ఆ కోపాన్ని అలుసుగా తీసుకొని నేను, నా ఫ్రెండ్స్ అలాంటి అమ్మాయిల్ని ఆటపట్టిస్తాం సరదాగా. వొక అమ్మాయిని మాత్రం(పేరు చెప్పను) బాగా ఆటపట్టించేవాళ్ళం. ఎందుకంటే నన్నూ, నాఫ్రెండ్స్‌ని చూసి ఎప్పుడూ ఉమ్మేస్తూవుండేది. అలా తన కోపం తీర్చుకుంటుండేది.

వొక సంధ్యాసమయాన, వో శుభముహూర్తాన ఆ అమ్మాయి సైకిల్ త్రొక్కుతూ వెళుతుండగా ఆమె లంగాని సైకిల్‌చక్రం ఆకర్షించగానే ఆ లంగామురిసి చక్రానికి చుట్టుకుపోయింది. అంతే. యిరకాటంలోపడింది. మా ఫ్రెండ్స్ అంతా ఘొల్లున నవ్వుతున్నారు. ఆ అమ్మాయిని ఆ సమయంలో చూస్తుంటే నాకు మాత్రం జాలేసింది మా ఫ్రెండ్స్ వద్దన్నావినకుండా ఆమె లంగాని చక్రంలోనుండి వేరు చేసాను ఆమె కృతజ్ఞతాభావంతో థ్యాంక్స్ చెప్పి వెళ్ళింది. యిప్పటికీ మా మధ్యస్నేహమే. ఈ సంఘటన జరిగి ఆరునెలలే. ఆ సంఘటన జరిగిన తర్వాత ఏ అమ్మాయిని ఏడిపించలేదు. శత్రువునైనా చేరదీసి పలుకరిస్తే అది స్నేహంగా మారుతుంది. నా ఈ సంఘటన డైరీలో భద్రపరిచాను.

-మారగాని కొండల్రావ్ గౌడ్
ఖమ్మం

# జనరేషన్

క్రన్ఫ్యూజన్‌తో మెదడు ఫ్యూజన్ అయి జనించిన ఆలోచనలతో లోచనాలు ఎర్రబారిపోయేయి, విశ్వేశ్వరయ్యశాస్త్రిగారిలో మరియు వారిముఖంలో ప్రస్ఫుటంగా అశాంతి కన్పిస్తుంది.

దొంతరులుగా పేర్చి కొన్ని శబ్దరత్నాకరాలు, నిఘంటువులు ప్రక్కనే ఉన్నాయి. చూసిన తర్వాత, రిఫర్‌చేసిన తర్వాత పడవేసిన పుస్తకాలు కుప్పలుగా ఉన్నాయి.

ప్రొద్దుట్నుండి వారు చాలా చిరాగ్గాఉన్నారు. చూసిన నిఘంటువులనే మరల మరల చూసి తనకు కావలసిన పదానికి అర్థం దొరక్క వాటిని పారవేస్తూ, చిరాగ్గా విసిరేస్తూ, ఒకవేళ ఓవర్‌లుక్ అయి మిస్సయిపోయిందేమో అని మళ్ళీ విసిరేసిన పుస్తకాల్ని చూస్తూ, ఓపికన తిరిగి తెచ్చుకొని వెతుకుతున్నారు.

ఈవైఖరిని ప్రొద్దుట్నుండీ గమనిస్తున్నవారి అర్థాంగిగారికీ ఏమాత్ర అర్థంకావడంలేదు వారి వాలకం. వారు చాలా గొప్పవారు. ఆశువుగా పద్యంచెప్పటం వారికి మంచినీళ్ళ ప్రాయం కందం నుండీ సీసం వరకు అన్నీ వారికి కరతలామలకం, అష్టావధానం, శతావధానం మరీ మాట్లాడితే సహస్రావధానం చేయగల సమర్థులనీ, వారు జీవంతోవున్ననిఘంటువని, తెలుగులో నడిచే ఎన్‌సైక్లోపిడియా అని ప్రతీతి. అటువంటి వారు నిఘంటువుల్లో అర్థాలు వెతుక్కోవటం

## ప్రశ్నించండి చూద్దాం

ఈ క్రింద కొన్ని ప్రశ్నలకి సమాధానాలు ఇస్తున్నాం. సమాధానం చదివితే నవ్వు రాదు. కానీ, ఎలా ప్రశ్నిస్తే ఆ ప్రశ్న ఈ సమాధానం కలిసి నవ్వు తెప్పిస్తాయి? ఆలోచించి ఆ ప్రశ్నలను మాకు కార్డుపై రాసి పంపండి.

ఈ వారం ప్రశ్నలు పంపాల్సిన సమాధానాలు:

1 సెలవు 2 చేపల పులుసు, 3 సెక్యూరిటీ గార్డ్

### 38వ సంచికలో సమాధానాలకై ఎన్నికైన ప్రశ్నలు.

ప్ర : దొంగతనమా? ఏం పోయింది కానిస్టేబుల్‌గారు?
జ : లాఠీ!
- చిమ్మపూడి శ్రీరామమూర్తి, ఖమ్మం

ప్ర : పర్సనాలిటీ లేకున్నా పోలీసులకు పవరిచ్చేది?
జ : లాఠీ!
- ఎం. రతన్‌హరీష్‌కుమార్, గోదావరిఖని

ప్ర : తిరుపతి వేంకటేశ్వరస్వామిని తల్చుకోగానే మనకు గుర్తొచ్చేది?
జ : "క్యూ"
-అర్. వీరరాఘవులు, సూ[illegible]

ప్ర : చివరికి చద్దామని బావి దగ్గరకు పరిగెత్తితే అక్కడ కూడా కనబడేది?
జ : "క్యూ"
- ఎం. రతన్‌హరీష్‌కుమార్, గోదావరిఖని

ప్ర : పెళ్ళాం అస్తంతా అమ్మి యింతకీ ఏ సినిమా తీద్దామనుకుంటున్నావ్?
జ : సతియే ప్రత్యక్ష దైవం.
- చిమ్మపూడి శ్రీరామమూర్తి, ఖమ్మం

ప్ర : యం. ఐ. కపన్ తన కార్టూన్‌లద్వారా భక్తులకు బోధించేది ఏమిటి?
జ : సతియే ప్రత్యక్ష దైవం.
- కె. యస్. మాచన్న, తాళ్ళపూడి

## క్లోజప్



* "గాంధీనగర్ రెండవవీధి" సినిమా మొదలవటమే అట్లపెంకు మీద చంద్రమోహన్ తల్లి మినపట్లు వేయడంతో మొదలవుతుంది. అయితే వాటిని చంద్రమోహన్ చెల్లి తీసుకెళ్ళి "అన్నయ్యా, పెసరట్లు" అని ఇస్తుంది. వంటింట్లో మినపట్లు వేస్తే గడపదాటాక పెసరట్లు అవుతాయన్నమాట.

-లత, సికింద్రాబాద్

* "పసివాడి ప్రాణం" చిత్రంలో విజయశాంతి, చిరంజీవికి ఫోన్ చేసి తన ఇంటికి ఆహ్వానిస్తుంది



చూసి ఆవిడగారు మరీ ఆశ్చర్యపోతున్నారు.

పండిత విశ్వేశ్వరయ్యగారి ముఖంలో మారుతున్న భావాల్ని ప్రొద్దుట్నుండీ గమనిస్తున్న వారి అర్ధాంగి ఇక ఉత్సుకతను ఆపుకోలేక అడిగేసేరు అసలు సంగతేమిటని?

"రాత్రి చూసిన తెలుగు చిత్రంలోని పాటలలో కొన్ని పదాలు అర్థంకాలేదు. మరిచిపోతానేమో అన్న భయంకొద్దీ వెంటనే బయటకువచ్చి చేతిమీద వ్రాసుకున్నాకూడా - వాటి అర్థాలు తెలియడంలేదు. వాటి అర్థమేమిటో తెలుసుకోవాలని ప్రొద్దుట్నుండీ చూడని పుస్తకంలేదు. కానీ ఏ పుస్తకంలోకూడా ఆ మాటలకు అర్థాలులేవు. పోనీ ఆ మాటలు ఇతర భాషలకు సంబంధించినవా అంటే అదీకాదూ, తెలుగు పదాలలాగానే అనిపిస్తున్నాయి" జవాబు చెప్పేరు విశ్వేశ్వరశాస్త్రిగారు.

ఇరువది సంవత్సరాల తర్వాత ఓ బంధువు కారణంగా గతరాత్రి సినిమా చూడాల్సి వచ్చింది విశ్వేశ్వరయ్యశాస్త్రిలవారిక్కి. కనీసం భర్త రేడియోలో పాటలుకూడా వినరని తెలుసు వారి అర్ధాంగిగారిక్కి. వినగ్గానే వారి "ఇగ్నోరెన్స్"కు నవ్వీనవ్వీ కళ్ళనీళ్ళ పర్యంతం అయిపోయారు వారి అర్ధాంగి.

సంభాషణ జరుగుతుండే మధ్యలో వచ్చాడు వాళ్ళ అబ్బాయి. వాళ్ళ అబ్బాయి నిజంగా పండితపుత్రుడే. కానీ వాళ్ళ సుపుత్రుడు అన్నిట్లో నిష్ణాతుడై కీర్తింపబడాలని వారి కోరిక

విషయం తెలుసుకొని వివరించాడు వారి సుపుత్రుడు. "నాన్నగారు... హైలెస్సా, తందానతాన అన్నపదాలకు ఏం అర్థాలున్నాయి చెప్పండి. అలాగే మోడరైనైజ్ అయిపోతున్న తెలుగుపాటల్లో ఇటువంటి పదాలు ఇన్వెంట్‌చేసి వాడుతున్నారు. ఇలాంటి పదాలే నిన్నటి పిక్చర్‌లో మీరు విన్నవి.... 'లప్పంటప్పం' చిన్నది, జిల్‌జిల్ ఛితాని, కుర్‌కుక్కూ.... ఇలాంటివే అన్నమాట"

ఎప్పుడూ తనుచెప్తే విద్యార్థులు వినేవారు.... అలాంటిది తన సబ్జెక్టయిన తెలుగులో తన కుమారుడు తనకే పాఠాలు వివరిస్తుంటే.... ఈ విధంగా అయినా కుమారుడి గురించి గర్వపడుతూ, ఆనందిస్తూ ఉండిపోయేరు వారు."

—యాసీన్
సూర్యాపేట, నల్గొండ జిల్లా

సరేనని చిరంజీవి,విజయశాంతి ఇంటికెళ్తాడు. కాని ఆమె తనఇంటి అడ్రస్ చెప్పదు. చిరంజీవి ఎవర్నయినా అడిగిపోయాడా అంటే అదీ లేదు మరి...

-కె. వెంకటేశ్వర్లు, రాజంపేట

* "మువ్వగోపాలుడు" చిత్రంలో విజయశాంతి తన తోటి సిస్టర్లతో తాంబూలాలు ఇచ్చి పుచ్చుకోడానికి వచ్చినప్పుడు రావుగోపాలరావు బాలకృష్ణ వివాహం'శోభన'తో జరిగిపోయిందని చెప్పినపుడు సిస్టర్లు చేతిలోవున్న పూలు, పళ్ళు, స్వీట్స్ ఉన్న పళ్ళాలు క్రింద పడిపోతాయి. కాని సిస్టర్సు బయటికి వచ్చేటప్పుడు వారి చేతిలో పళ్ళాలు వచ్చిన మాదిరిగానే ఉంటాయి. ఇదెలా సాధ్యం కోదండరామకృష్ణగారు?

-జె. యస్ కె. యన్. దివి వినుకొండ

* "లాయర్ సుహాసిని" చిత్రంలో భానుచందర్, సుహాసినిని ఒకచోట చాలాసార్లు ముద్దుపెట్టుకుంటాడు అప్పుడు సుహాసినికి ఎర్రలిప్‌స్టిక్ ముద్దు మరకలు అంటుకుంటాయి. కానీ ఆ సమయంలో భానుచందర్ పెదాలకు లిప్‌స్టిక్ ఉండదు. మరి ఆ ముద్దు మరకలు ఎక్కడివి?

-వి. రమేష్‌బాబు, జగిత్యాల

## ఎక్కడో చదివిన జ్ఞాపకం


"ఏమోయ్ ఈమధ్య నీ రచనలు పత్రికలో కనబడటంలేదే"

"కలంపేరుతో రాస్తున్నాలే"

"ఓహో. ఇంతకీ కలంపేరేమిటి?

"యండమూరి వీరేంద్రనాథ్"

- ఏ. శేషు, నాగార్జునసాగర్





"నువ్వంటే నాకెంతో అభిమానం! అందుకే నువ్వెక్కడ చెడిపోతావోనని అప్పుడప్పుడు కొడ్తుంటానంతే" అన్నాడు టీచర్ సురేష్‌తో

"నాక్కూడా మీరంటే చాలా అభిమానం సార్! కానీ మీకంటే చిన్నవాణ్ని కావడం మూలంగా దాన్ని ప్రదర్శించలేకపోతున్నా.... అంతే." అన్నాడు సురేష్ భక్తిగా.

- టి. శ్రీనివాసరావు, బాపట్ల